

వరుణవిశ్వాసు ప్రాయం తక్కువేకాని ఆఫీసరు పదవిలో కూచున్నాడు. 'నా' అనేవారు ఎవరూ లేకపోయినా, తండ్రిస్నేహితుడు గదాధర ఘోషు చిన్నతనం నుండీ పెంచి, పోషించి చదువూ సంధ్యా చెప్పించాడు. ఈ మధ్యనే అంటే ఆరు మాసాలవుతుంది వరుణుడు అమెరికా నుండి కొన్ని డిగ్రీలు హస్తగతం చేసుకొని స్వదేశం వచ్చాడు. గదాధరుడు అతణ్ణిచూసి చాల ఆనందించాడు. పైగా తన ఏకైక పుత్రిక మాండవీదేవిని ఇచ్చి వివాహం చెయ్యడానికికూడా నిశ్చయించాడు. వివాహ ముహూర్తం యింకా మూడు నెలలుంది.

గదాధర ఘోషు సంపన్న గృహస్థు. లక్షల మీద ఆస్థి ఉంది. నగరంలో మాంచి పలుకుబడి అంటే గవర్నరుతోకూడా సంప్రదించే శక్తియుక్తులు-ఉంది. అంతేకాదు, కేంద్రంలోకూడ అతనిమాట కాదన్నవారు బహు స్వల్పం! అతని రికమెండేషన్ మీద వరుణుడు ఆఫీసరు పదవి సంపాయించాడు. పదవి అంటే సామాన్యమైంది కాదు - 'వానర నిర్వాసన అధికర్త' - అంటే ఇంగ్లీషులో - 'డైరక్టర్ అఫ్ మంకీ డిపోర్టేషన్'! ప్రభుత్వం ఈ కొత్త విభాగాన్ని ఇటీవలనే సృష్టించింది!

---


మూలం - బెంగాలీ :  అనువాదం :

స్వర్గీయ పరశురామ్  కు. జానకీరామ్ పట్నాయక్

---

'దేశంలో నరుడు ఏవేవి తింటాడో - మాంసాహారాన్ని తప్పించి - వానరుడూ వాటినే తింటాడు. అందువల్ల ప్రజలకు తిండికొరత ఇంకా ఎక్కువగా ఉన్నది. కాన యీ వానరాల్ని ఎక్కడికైనా నిర్వాసితం చేయించివేస్తే లాభదాయకంగా ఉంటుంది'- అని పెద్దపెద్ద వాళ్లు అభిప్రాయాలు వెలిబుచ్చారు. దానితో యీ 'మంకీ డిపోర్టేషన్' స్కీము తయారైంది. అమెరికాలో వానరాలకు - ముఖ్యంగా నల్లముఖం గల హనుమంతులకు ఎక్కువ డిమాండు ఉన్నది. వీటితో కొన్ని ప్రయోగాలుచేసి కొత్త కొత్త మందులూ, చికిత్సలూ చేస్తారట! ఈ ఎగుమతిగాని సఫలమైతే ఒక దెబ్బతో రెండు సాధించవచ్చు!.... ఒకటి— దేశంలో కరువు సాధించటం - రెండు - అమెరికా డాలరు సంపాయించటం!.... ఐతే - మంచి పనులకు ఎప్పుడూ అడ్డంకులు వస్తూనే ఉంటవి! జీవకారుణ్యా సంఘంవారు ఈ యోచనను ఘోరంగా ప్రతిఘటించారు - 'వానరమూక విదేశాలు వెళితే బతకలేవు. అక్కడ వాతావరణం వీటికి గిట్టదు! కాగా, ఆ దేశస్థులు తమ 'రిసెర్చి' కోసం కొన్నింటిని బలవంతంగా చంపివేస్తారు!.... ఇదెంతమాత్రం పనికిరాదు! వానరులంటే.... ఎవరు?.... పౌరాణికంగా రామరాజ్యంలోని ముఖ్య ప్రజలు! నేటికీ కోట్లకొద్దీ ప్రజలచేత దేవుడని పూజింపబడుతున్న ఆంజనేయస్వామి లేక హనుమంతుడు ఎవరు? ఈ వంశజుడేనా? కనుక — మానవుడు బతకడానికి ఎన్ని హక్కులున్నాయో, వానరుడు బతకడానికీ అన్ని హక్కులే ఉన్నాయ్!.... వానర బాధ సహించలేకపోతే ప్రభుత్వం - ఇక్కడ్నే - భారతదేశంలోనే - కొన్ని ఎకరాల అటవీప్రాంతం అదుపులో ఉంచి, చుట్టూ గోడకాని, ముండ్లతీగల్తో ఎత్తయిన కంచెగాని పెట్టించి - అందులో వాటిని పెంచవచ్చు! వాటి తిండికి తగిన పండ్లూ, కాయలూ, దుంపలూ, గింజలూ సరఫరా చేయించవచ్చు! - అంతేగాని, ఎలకలబాధ పడలేక ఇళ్లు తగలబెట్టవద్దు! వానర బాధ పడలేక, వాటిని అమెరికా పంపించి దారుణంగా హత్య చేయించవద్దు.—'

ఈ ప్రతిఘటనను ప్రభుత్వంవారు పరిశీలించి తాత్కాలికంగా ఎగుమతి ఉద్యమం ఆపుచేశారు. కాని వానర జనాభా మాత్రం తీయాల్సిందిగా నిశ్చయించారు. అందువల్ల వరుణవిశ్వాసు ఉద్యోగం యథాతథంగా ఉండిపోయింది. రాష్ట్రంలో ఉన్న వానరులు - నల్లముఖాలవీ, ఎర్రముఖాలవీ, తెల్లముఖాలవీ - వీటిలో మగవీ, ఆడవీ, పసివీ, వైనవారీగా జిల్లావారీగా లెక్కలుతీసి సిద్ధ



పోలికలు

పర్చాలి! ఆ సంబంధమైన ఫైళ్లు - కలకత్తా హెడ్డాఫీసులో - అంటే వరుణ విశ్వాసు అల్మారాల్లో భద్రంగా ఉంచాలి!

ఆ వేళ వరుణుని చేతిలో పనిలేదు. ఆఫీసులో 'రివాల్వింగ్' కుర్చీలో కూచుని మేజామీద కాళ్ళు బారచాపి, సిగరెట్ పీలుస్తూ, అటూ యిటూ వూగుతూ, వంగదైనిక పత్రిక "జుగాంతర్" చూస్తున్నాడు. కాగితాలు తిరగవేస్తుంటే అతని దృష్టి పెద్దపెద్ద అక్షరాల్లో ఉన్న ఒక విజ్ఞాపన వేపు పోయింది—

"ఎవరైనా సరే. రోజులు సక్రమంగా నడవకపోతే మా దగ్గరకు రాండి! మే మిచ్చిన సలహాలు స్వీకరించండి!! జీవితాన్ని ఆనందప్రదం చేసుకోనండి!!!

వకీళ్లు, డాక్టర్లు, ఇంజనీర్లు, పోలీసులు, విద్వాంసులు, జ్యోతిష్కులు, వేదాంతులు, విద్యార్థులు, విద్యార్థినులు మొదలైనవారు తమతమ పనులు చెయ్యలేకా, విద్యుక్తధర్మాల్ని నిర్వర్తించుకోలేకా సతమత మవుతుంటారు! అలాంటప్పుడు ఆలస్యం చెయ్యకుండా, సంశయ పడకుండా, ధైర్యాన్ని చిక్కబట్టుకొని మా చెంతకు వచ్చి, మా సలహాలను పొందండి!

మాటవరసకు చూడండి. మీ బంధువు సకుటుంబ పరివారంగా వచ్చి మీ యింట తిష్టవేశాడనుకోండి.... నెలలు దొర్లిపోతున్నా కదిలే సూచనలు లేవనుకోండి ...అప్పుడు మీరేం చెయ్యాలి?.... వాళ్లను మీరెలా ఒదుల్చుకోవాలి?.... మీ మేనమామగారు తమ కుమార్తె వివాహానికి నగలు కొనమని మీ చేతికి వెయ్యో, రెండువేలో రూపాయి లిచ్చా రనుకోనండి.... కాని మీరు ఆ

డబ్బును గుర్రపు పందాలకో, మూడుముక్కలాటకో, పేరుపడ్డ హోటల్లోని వెలయాలికో సమర్పించుకున్నా రనుకోండి... అప్పుడు మీరు చెయ్యాల్సిందేమిటి? మీ మేనమామగారికి ఎలా నచ్చచెప్పటం?.... మీ పొరుగాయన ఇరవైనాలుగు గంటలూ మీతో పోట్లాడుతుంటాడు. అతడు అభినవ భీముడు! మీరు మాత్రం పూచికపుల్ల రకం! అలాంటప్పుడు మీ కర్తవ్యం?.... మీరో అమ్మాయిని ప్రేమించారు. ఆ అమ్మాయికూడా మిమ్మల్ని ప్రేమించింది. పెళ్ళి చేసుకోబోతున్నారు.... కాని సడన్‌గా ఆ అమ్మాయి ఇంకొకరిని వివాహం చేసుకున్నది. అప్పుడు మీరు చేసే ప్రతీకారం?.... మీరూ, ఒకమ్మాయీ చిన్నప్పటినుండీ ప్రేమించుకున్నారు. పెండ్లి జరగడమే తరవాయి! కాని ఇంతలో మీరు ఇంకో నవనాగరిక యువతి మోహంలోపడి మొదటి అమ్మాయిని ఒదిలించుకో చూస్తున్నారు! కాని ఎలా సాధ్యం? ... ఇలాంటి సమస్యలు కోకొల్లలు అనునిత్యమూ మీ ఎదట సంఘటిస్తూ ఉంటాయ్! వాటిని పరిష్కరించుకోలేక బాధపడుతుంటారు! అప్పుడు నేరుగా, నిర్భయంగా, నిశ్చింతగా మా దగ్గరకు వచ్చారంటే మీ సమస్యల్ని నిరపాయంగా, సుళువుగా తీరుస్తామని నూటికి నూరుపాళ్లూ హామీ యిస్తున్నాం!

కన్సల్టింగ్ ఫీజు :- పదహారు రూపాయిలు మాత్రమే!

కన్సల్టింగ్ కాలం :- ఉదయం 8 గం॥ నుండి 10 గం॥లు. సాయంత్రం గం॥ల నుండి రాత్రి 9 గం॥లు.

చిరునామా :- శ్రీ సరలాతు హోమ్, నెం. 3, బేచూ వీధి, బింగ్ బజారు, కలకత్తా...."

విజ్ఞాపన పూర్తిచేసి వరుణుడు 'టన్' మని టేబుల్ బెల్ వాయించాడు. శుభ్రమైన కాకీ దుస్తుల్లో ఒక ఆర్డరీ వచ్చి సవినయంగా సలాం చేశాడు.

"మిస్ దాస్ కావాలి!" అన్నాడు అధికారస్వరంతో!

కాసేపటికి ఒక అందాల రాణి ప్రవేశించింది. తెల్లగా, నాజూగ్గా, నవీన పద్ధతులతో అలంకరించుకొని ఉన్నది. జుత్తు మాత్రం దొరల సాంప్రదాయంతో 'బాబ్' చేసి ఉంది! ఆమె పూర్తి పేరు మిస్. ఖంజనాదాస్. వరుణ విశ్వాసు పెర్సనల్ సెక్రటరీ.

వరుణుడు విజ్ఞాపన ఉన్న కాయితాన్ని అందించాడు. "ఒకసారి చదివి నీ అభిప్రాయం చెప్పు" అన్నాడు. ఖంజన దాన్ని ఆదినుండి అంతం వరకూ




"భోజనాల దగ్గర మా ఆవిడ మీకేసి కోపంగా చూసినా, ఏంచేసినా, ఏమీ అనుకోకండి. ఈ ఏడాదీ, క్రిందదేడాదీ, మీరు నాకు జీతం ఎక్కువచేసిన విషయం దానికి ఇంకా తెలీదు."

---

చదివి "ఈ పెద్ద మనిషి దగ్గరకు వెళ్తారా ఏంవిటి?....ఇదంతా నాకు 'హంబగ్' గా కనిపిస్తున్నది!....డబ్బు చేసుకోవటానికి ఇదో స్కీమ్!....ఐనా మీ కిదంతా అనవసరం! మీరు గదాధరబాబు దగ్గరకు నేరుగా వెళ్ళి "మీ, అమ్మాయిని నేను వివాహం చేసుకోను వేరే సంబంధం చూసుకోండి అని స్పష్టంగా చెప్పివేయండి. అంతేగాని రెండు పడవల మీద రెండు పాదాలూ ఉంచి ప్రయాణం చెయ్యకండి" అన్నది "బావుంది. కాని పరిణామం ఏమిటో తెలుసా?...నా ఉద్యోగం. నెలకు రెండువేలు రూపాయల ఉద్యోగం తపీమని వూడిపోతుంది. అప్పుడు మన సంగతి? ఈ హోదా, దర్జా, భోగట్టా ఒక్కసారి బంద్! నీకు గదాధరబాబు విషయం తెలియదు. ముక్కోపి! భల్లూకపు పట్టు! మనకు వేరే గతీ, గత్యంతరమూ లేకుండా చేస్తాడు"

"ఎందుకండీ అంత భయం? గదాధరబాబు మీ పై అధికారి కాదు గదా? కాగా యీ ఉద్యోగం తన చెప్పు చేతుల్లో లేదుకదా?.... కేంద్ర ప్రభుత్వంలోని ఉద్యోగంకదా? పోనీ. ఒకప్పుడు తన పలుకుబడివల్ల ఏదైనా తికమకలు చేశాడే అనుకుందాం! ఐతే ఏమైంది? ఇన్ని డిగ్రీలు సంపాయించి, అమెరికా నుంచి వచ్చిన మీకు యీ పాటి ఉద్యోగమే దొరకదా?"

"నువ్వన్నది నిజమే అనుకో! ఐనా ఒకసారి ఆ సరలాక్షు మహాశయునితో మాటాడివస్తే తప్పేముంది? అత నేదైనా సలహా యిస్తే అలా చేదాం! లేదా మన తోవ మనకు ఉండనే ఉంది!''

*　　　*　　　*

ఇంతకూ మీకు సరలాక్షు హోమ్‌ను పరిచయ పర్చలేదు. అతని అసలు పేరు సరళచంద్రసోమ్! బి. ఏ. డిగ్రీ సంపాయించాక చదువు చాలించాడు. జీవితాధారం కోసం ఒకరి క్రింద ఉద్యోగం చెయ్యటం అతని మతంకాదు. స్వతంత్రంగా, బుద్ధిబలంతో, జీవితాన్ని ఉన్నతంలోకి తెచ్చుకుందామని అభిలాష! ఆరంభంలో రాజ జ్యోతిష్యం మొదలుపెట్టాడు. గాని ఫలించింది గాదు. జ్యోతిష్యం, సాముద్రికం, ఈ రెంటికీ ప్రజల్ని ముగ్ధపర్చే వాగ్చాతుర్యం కావాలి! ఆ చాతుర్య లోపంవల్ల కృతార్థుడు గాలేకపోయాడు. తరవాత పేరు మార్చుకొని 'సరలాక్షుహోమ్' గా డిటెక్టివు పని ఆరంభించాడు. అందులో అతని తలకాయ పిసరంతయినా పనికి వచ్చిందికాదు. పైగా అడుగడుక్కూ అపాయం ఎదురయేది! దానికి స్వస్తి వాచకం పలికి ప్రస్తుత రంగంలో దిగాడు.

సరలాక్షుహోమ్ ఆఫీసులో మూడు గదులు ఒకటి దాటాక ఒకటి ఉన్నాయ్! ముందు గది వచ్చినవాళ్లు కూచోవటానికి! అందులో ఒక మేజా, మూడు కుర్చీలూ, ఒక బెంచీ ఉన్నాయ్! రెండోది కన్సల్టింగ్ రూము! అందులో కూడా మేజా, మూడు కుర్చీలు, బెంచీ ఉన్నాయ్! అక్కడ సరలాక్షు హోమ్ కూచొని సలహా లిస్తుంటాడు. మూడోది అతని స్వంతగది! ఒక మంచమూ, మేజా, చిన్న సోఫా, రెండు కుర్చీలూ, పుస్తకాల షెల్ఫూ, వాలుకుర్చీ, గాజు పాత్రలూ, నీళ్ల కూజా, ఇత్యాదు లున్నాయ్!....సరలాక్షునికి డాక్టర్ బటుక్ సేన్ అని ఒక సహకారి ఉన్నాడు. ఆ యిద్దరూ కలిసి పనిచేస్తుంటారు. బటుక్‌సేను డాక్టరీ ప్యాసయాక ప్రాక్టీసు పెట్టాడు. కాని అతని మందులు ప్రజల మీద చాల చెడ్డగా పని చెయ్యడంవల్ల అంటే జనాభా తగ్గిస్తుండంవల్ల విసుగెత్తిపోయాడు. అకాల మరణాలను తనెందుకు బాధ్యత వహించాలని విరక్తిపడి సరలాక్షునితో వొత్తుకలిపాడు. ఇద్దరూ పాలూ నీరులా కలిసిపోయి పనిచేస్తున్నారు!

సాయంత్రం నాలుగైంది. ఇద్దరు మహాశయులూ తమ కన్సల్టింగ్ రూములో కూచొని మాటాడుతున్నారు.



"స్వామీ ! మా పెద్దపిల్ల కనిపించేదిలేదు; ఇప్పిడే మొక్కు తీయిస్తిమి; నున్నటి గుండు... ; ఈ దోవను మీరు చూస్తురేమో . అని...."

"....నున్నటి గుండని గుర్తుజెప్పితే—ఏమని చెప్పుదునో యమ్మా !?.... ఈ తిరుపతినిండా నున్ననిగుళ్లే – వినవే మా యమ్మా !..."

---

"బోలెడు మదుపుపెట్టి ఆఫీసు 'ఓపెన్' చేశాం ! గదులు అలంకరించాం ! ద్వారాలకూ కిటికీలకూ సిల్కు తెరలు వేశాం ! టేకు కర్ర ఫర్నిచరు అమర్చాం ! యూనిఫారంతో 'బాయ్' ని పెట్టాం ! పత్రికల్లో ఘూటైన ప్రకటన యిచ్చాం ! కాని-ఆసామీలు మాత్రం అనుకున్నట్టుగా కనబడలేదు"- అన్నాడు బటుక్ సేన్.

"తొందరపడితే లాభంలేదు బటుక్ దా ! క్రమక్రమంగా మన స్కీము ఫలిస్తుంది. ప్రస్తుతానికి రోజుకు ముగ్గురు వస్తున్నారు ఐతే ఎక్కువ మంది కాలేజీ కుర్రవాళ్లు ! వాళ్లేమో నిర్ణీతమైన మన ఫీజు పదహారు రూపాయలూ ఇచ్చుకోలేక పోతున్నారు. ఐదూ, ఆరూ సమర్పించుకొని చేతులు జోడిస్తున్నారు ! 'గుంట్కారు' అనుకొంటూ, పట్టు పట్టకుండా వాళ్లిచ్చిందే పుచ్చు

కుంటున్నాను ...ఈ మధ్య ఒకబ్బాయి వచ్చాడు. ఏదో ప్రేమ వ్యాపారంలో పడ్డాడు. అన్నీ బావున్నాయ్ గాని అబ్బాయి మాత్రం పొట్టి గిటక! అందువల్ల అవతల అమ్మాయి "ఛస్-పో" అన్నది. ఏడుస్తూ వచ్చాడు. పది రూపాయలే ఉన్నాయని కాళ్ళా వేళ్ళా పడ్డాడు 'సరేలే' అని తీసుకొని సలహా యిచ్చాను. 'అబ్బాయ్! నువు తెల్లవారుఝాము నాలుగు గంటలకు లేచి, రెండు పాదాలకూ రెండు పెద్ద ఇటుకలు కట్టుకోవాలి! తరవాత ఒక చెట్టు కొమ్మను రెండు చేతుల్తో పట్టుకొని-కనీసం ఒక అరగంటయినా వూగు లాడాలి!...ఇక సాయంత్రాల్లో మైదానంలోని 'మాన్యుమెంట్' వేపూ, దాని శిఖరం వేపూ, మెడమలెత్తి, తల నిగ్గిడించి ఒక గంట దీక్షగా చూడాలి! ఇలా ఆరు మాసాలు చేశావంటే ఆరంగుళాల పొడవు సునాయసంగా పెరిగి పోతావ్!.........నిన్నగాక మొన్న ఇంకో కుర్రాడు, బెనారస్‌లో ఉంటాడట ఇంట్లో వాళ్ళకు చెప్పి చెయ్యకుండా పారిపోయి వచ్చాడట! వచ్చిన మూడో నాటికి వెంటతెచ్చుకున్న వెయ్యి రూపాయలూ ఒక ఘరానా జేబుదొంగకు సమర్పించుకున్నాడట! మన సంస్థ సంగతి విని వచ్చి లబో - దిబోమన్నాడు. ఫీజుగా యివ్వడానికి ఏమీ లేదన్నాడు. వెంటనే సలహా యిచ్చాను చూడబ్బాయ్! మీనాన్నగారికి తక్షణం ఒక ఎక్స్‌ప్రెస్ టెలిగ్రాం ఇవ్వు. అందులో — 'దుండగులు క్లోరోఫారం యిచ్చి యిక్కడకు తెచ్చారు. అదృష్ట వశాత్తుమిస్టర్ సరలాక్షహోమ్ రక్షించారు. వెంటనే వారి కేరాఫ్‌న నూరు రూపాయిలు పంపండి-' అని ఉదహరించు! అలానే నిన్న వందరూపాయిలు వచ్చాయ్! మనఫీజు తీసుకొని అబ్బాయిని పంపివేశాను!....బటుక్‌దా! ఇలానే ఉంటాయ్.... దేనికైనా ఓర్పు అవసరం!"

అంతలో పోస్టు వచ్చింది. పది పదిహేను ఉత్తరా లుంటాయ్! సరలాక్షుడు వాటినిచూసి, ప్రత్యేకంగా ఒకదాన్ని బటుక్‌సేను కందిస్తూ "ఇదిగో! గదాధర ఘోషుగారి జాబు! సాయంత్రం యిక్కడకు వస్తారట!" అన్నాడు.

"ఆఁ? గదాధర ఘోషుగారా? ఇక్కడకు వస్తారా? అరే? వింతగా ఉందే? వారికేం అవసరమొచ్చిందో?....నిజంగా వారేగాని వస్తే, మనం చెప్పింది విశ్వసిస్తే, బంగారు పిట్ట వలలో పడిందనుకో!" అన్నాడు బటుక్‌సేన్.

"సలాం సాబ్!" అన్నాడు యూనిఫారంలో ఉన్న 'బాయ్' ప్రవేశించి.

"ఏం?" అన్నాడు సరలాక్షహోమ్.



**"ఏరా క్లాసులో మాట్లాడకూడదని ఎన్నిసార్లు చెప్పాను?"**
**"అబ్బే నేను కాదండి. అసలు నాకు నిద్రపోయేటప్పుడు మాట్లాడే అలవాటే లేదండి."**

---

బాయ్ సవినయంగా ఒక 'స్లిప్' అందించాడు. సరలాతుడు దాన్ని చూసి "ఎవరబ్బా ఈ మిస్. మాండవీఘోష్?" అని బాయ్‌తో "సరే! రమ్మను" అని ఆదేశించాడు. మరుక్షణంలో ఇరవై లేక ఇరవై రెండేళ్ల అమ్మాయి ఆ గదిలో ప్రవేశించింది. అక్కడ ఇద్దరను చూసి కాస్త గాభరాపడ్డది—

"మిస్టర్ హోమ్‌ని కలియాలని వచ్చాను. ప్రయివేటుగా మాటాడాలి—" అన్నది.

మిస్టర్ హోమ్ గంభీరంగా అన్నాడు.

"నేనే మిస్టర్ హోమ్! ఇతను నా అసిస్టెంట్ 'డాక్టర్ బటుక్‌సేన్'. మేము యిద్దరమూ ఒకటే! మీ రహస్యాలు ఎలాంటివైనా నిస్సంకోచంగా చెప్పొచ్చు!.... దయచేసి ఆ కుర్చీలో కూచోండి."

మిస్. మాండవి కాసేపు తలవంచుకొని కూచుంది. తరవాత "మీరు మా నాన్నగారిపేరు విని ఉంటారు. మిస్టర్ గదాధరఘోష్!" అన్నది.

"ఓ....ఐ సీ! మీరు గదాధరఘోష్ సుపుత్రికలా?....మిమ్మల్ని చూసి చాల సంతోషమైంది!" అన్నాడు సరలాతుహోమ్ సభ్యత ఉట్టిపడేలా.

"ధన్యవాదాలు" క్లుప్తంగా మాండవి జవాబిచ్చింది.

"ఆఁ....ఐతే....మీరా? శలవియ్యండి." హోమ్ అన్నాడు.

"మీకు మిస్టర్ వరుణవిశ్వాసు తెలుసనుకుంటాను. అతను డైరెక్టర్ ఆఫ్ మంకీ డిపోర్టేషన్—"

"ఆఁ ఆఁ ...మనిషినైతే చూడలేదు. కాని వార్తాపత్రికల్లో చదివాను ఆ కొత్తపదవి అంటే, 'వానర నిర్వాసితశాఖ' గురించి !"

"చాలకాలం క్రితం ఆ వరుణబాబుతో నా వివాహం నిర్ణయమైంది—"

"ఓహో !....కంగ్రాట్స్ మిస్. ఘోష్ !"

"కాని—యీమధ్యనే...ఒక ఛండాలపు కబురు విన్నాను."

"ఏమిటది ?"

"వరుణబాబు తన ఆఫీసులో తన అసిస్టెంట్‌గా పనిచేస్తున్న మిస్. ఖంజనా దాసు ప్రేమలో పడ్డాడట !"

"ఈ సంగతి మీ నాన్నగారికి తెలుసా ?"


"తెలుసు ! కాని వారంతగా పట్టించుకోలేదు. పైగా కుర్రాళ్లలో ఇలాటిది కాస్త ఉంటుందమ్మా !....పెళ్లయాక అవన్నీ వాటంతటవే బందయి పోతవి" అంటారు !"

"అదేమో వాస్తవమే ! వీలైనంత త్వరలో మీ యిద్దరి వివాహం ఐపోవటం మంచిది"

కాని యీ మధ్య ఒక జ్యోతిష్కుడు చెప్పాడు. నా కేదో ఒక గ్రహం పట్టిందనీ, మూడు మాసాల వరకూ చికాకు చేస్తుందనీ, తరవాత అది పోతుందనీ, అప్పుడు నాకు వివాహం జరుగుతుందనీ ! ఐతే ఈ లోపున వరుణుడు ఏం చేసి పోతాడో అని భయంగా ఉంది."

"ఏదీ....చెయ్యి చూపించండి !"

మిస్. మాండవి అరచేతిని చూపించింది. పెన్సిలుతో హోమ్ దాని మీద ఏవో గీతలూ, చుక్కలూ పెట్టాడు. చిన్న ఫుట్ రూలుతో వాటిని కొల్చాడు. కాయితాల మీద చిన్న చిన్న లెక్కలు వేశాడు. తల మీదికెత్తి, మిద్దెవేపు చూస్తూ ఏదో ఆలోచించాడు. తరవాత అన్నాడు — "ఆఁ....ఉంది ! గ్రహం ఉంది. ఐతే అనుకున్నంత బలంగాలేదు. కాగా మూడు మాసాలుండదు. ఒక నెలతోనే విరగడైపోతుంది. మీకు కావల్సినదంతా మిస్. ఖంజనా పంజానుండి మిస్టర్ వరుణ విశ్వాసుని విడిపించడమే కదూ ?"



"మామయ్యా నీకు పెళ్ళయిందా" ?
"లేదు."
"మరి నువ్వు ఇదిచెయ్యి, అదిచెయ్యకు అని నీకు ఎవరు చెప్తూంటారు ?"

"అవును ! నాకు కావల్సింది అదే ! మీరుగాని ఆ చుప్పనాతి ఖంజనాకూ వరుణబాబుకూ కయ్యంగాని పెట్టారంటే - కయ్యమంటే సామాన్యమైందికాదు యీ జన్మంలో ఒకరి ముఖం ఒకరు చూసుకోనంత కయ్యం - పెట్టారంటే మీరెంత ఫీజు అడిగితే అంతా యిస్తాను. ప్రస్తుతానికి యీ నూరు రూపాయలు ఉంచండి" అని వానిటీ బేగ్ నుండి ఒక పులిబుర్ర కాయితం తీసి అందించింది

హోమ్ నవ్వి "క్షమించండి ! నా మొదటి ఫీజు పదహారు రూపాయిలు మాత్రమే ! పని సానుకూలపడ్డాక మీ ఇష్టం ! అన్నాడు.

"మిస్ మాండవీదేవి ! మీరు నిర్విచారంగా ఉండండి ! మిస్టర్ హోమ్ సాధించరాని పనంటూలేదు. మీ వ్యవహారాన్ని ఇట్టే పరిష్కరించి వేస్తారు—' అన్నాడు డాక్టర్ బటుక్ సేన్.

మిస్ మాండవి సున్నితంగా తల తిప్పి "మీ రనుకున్నంత సులభ సాధ్యం కాదండోయ్ ఆపని? మిస్ ఖంజనా సంగతి మీకు తెలియదు. అది బ్రహ్మరాక్షసి ఒక పట్టాన వదలదు! ఇక - వరుణబాబున్నాడంటే - ఉర్రి దద్దమ్మ! - అన్నది

"వరుణబాబుకూ, మీకూ ఎప్పటి నుండి పరిచయం?" హోమ్ అడిగాడు.

"పసితనంనుండి!.... మా నాన్నగారే అతణ్ణి పెద్దచేసి, చదువు చెప్పించి, అమెరికా పంపి, ఇంతవాణ్ణి చేశారు!"

అంతలో 'బాయ్' వచ్చి ఒక కార్డు అందించాడు. హోమ్ దాన్ని చూసి "అరరే!....మిస్టర్ వరుణవిశ్వాస్!....వచ్చారు! కలుస్తామంటున్నారు!" అన్నాడు మెల్లగా, ఆశ్చర్యాన్ని ప్రకటిస్తూ.

మిస్ మాండవి తృళ్లిపడ్డది—

"ఓ...మైగాడ్!....ఇప్పుడెలా? నన్ను చూస్తాడు....ఏం చెయ్యమంటారు మిస్టర్ హోమ్?" గాభరాపడుతూ ప్రశ్నించింది.

"నో ఫియర్స్ మిస్ మాండవీదేవీ! ఆ పర్దా వెనక్కు వెళ్ళి కూచోండి. అది ప్రయివేట్ రూమ్. ఎవరూ రారు. పరదా దళసరిగా ఉంది. మీరు యిక్కడ వాళ్లకు కనిపించరు. వరుణబాబు వెళ్ళిపొయ్యాక మీరు ఇక్కడకు వచ్చేద్దురుగాని—"అన్నాడు హోమ్ ధైర్యం ఇస్తూ.

మిస్ మాండవి తటాలున పరదా వెనక్కు వెళ్ళిపోయింది. ప్రక్కనే ఉన్న కుర్చీలో కూచొని, నిశ్శబ్దంగా, చల్లగా నిట్టూర్చింది.

మిస్టర్ వరుణవిశ్వాసు వచ్చి అభివాదంచేసి "మిస్టర్ సరలాతుహోమ్‌తో మాటాడాలి! రహస్య విషయం—" అన్నాడు. "అలా కూచోండి! నేనే మిస్టర్ సరలాతుహోమ్!...ఇతను నా 'కొలీగ్' డాక్టర్ బటుక్‌సేన్! మీరు చెప్పదలచుకుంది — బ్రహ్మరహస్యమైనా నిరాఘాటంగా, నిస్సందేహంగా చెప్ప వచ్చు! అసలు యీ సంస్థ మా యిద్దరి చేతులమీదే నడుస్తున్నది—" అన్నాడు. సరలాతుహోమ్.

"మిస్టర్ విశ్వాస్! మీరెలాంటి సంశయమూ ఉంచుకోవద్దు. ప్రఖ్యాత పురుషుడు 'షర్లాక్స్‌హోమ్స్'కు డాక్టర్ 'వాట్సన్' ఎలాంటి సహచరుడో ఈ సరలాతుహోమ్‌కు - డాక్టర్ బటుక్‌సేన్ - అంటే నేను అలాంటి సహచరుణ్ణి! ఐతే డాక్టర్ వాట్సన్‌లాంటి శుద్ధమొద్దును మాత్రంకాను!....ఆ(....బై దిబై.... మీరేకదూ 'కోతుల' ఎగుమతి ఆఫీసరు?" అన్నాడు డాక్టరు బటుక్‌సేన్.

వరుణుడు నింపాదిగా "ఆ(....ఆ(....నేనేనండి 'డైరెక్టర్ ఆఫ్ మంకీ డిపోర్టేషన్'! చూడండీ మిస్టర్ హోమ్! నేను పెద్ద డైలమ్మాలో పడి పోయాను. మీ సలహా కావల్సివచ్చింది" అన్నాడు. వెరీగుడ్!....మీ డైలమ్మా




"ఏమండీ ! డ్రైవరు కారు హారన్ సరిగ్గా పనిచేయటంలే దంటున్నాడు. మరి మనం అలా వెళ్ళడం ఎలాగ ?"
"పర్వాలేదులే; నువ్వు కారులో మాట్లాడుతూనే ఉంటావుగా."

---

వివరంగా చెప్పండి. అనుమానపడవద్దు" "మీరు బహుశా, మిస్టర్ గదాధర ఘోష్ పేరు వినేఉంటారు. వారికీ నగరంలో మాంచి పాప్యులారిటీ ఉంది. అటు సెంట్రల్‌లో కూడా 'ఇన్‌ఫ్లుయన్స్' ఉంది. లక్షాధికారి. ఐతే వారి అమ్మాయి మాండవీదేవితో నా వివాహం చాలాకాలం క్రితం నుండి స్థిరపడి ఉన్నది.''

''వెరీగుడ్ ! మంచి భేషైన సంబంధం కంగ్రాట్స్"

"కాని, నేనింకో అమ్మాయి ప్రేమపాశంలో తగులుకున్నాను"

"అలానైతే ఈ అమ్మాయినే వివాహం చేసుకోనండి"

"వీలుపడదండి మిస్టర్ హోమ్. అందులో చాలా తికమకలున్నాయ్. గదాధరబాబు మా నాన్నగారి ప్రియాతి ప్రియమైన స్నేహితుడు. నన్ను చిన్న తనం నుండీ అంటే మా నాన్నగారుపోయిన నాటి నుండీ కన్న కుమారునికన్నా మిన్నగాపెంచి, పెద్దచేసి, విద్యా బుద్ధులు చెప్పించి, ఈ నాడు ఈ ఆఫీసరు పదవిలో నిలిపినారు. అతన్ని ఆంతర్యంలో తన ఏకైక సంతానం మాండవీదేవి

నిచ్చి వివాహం చెయ్యాలనిఉంది. ఉండడమేకాదు బయటకు వెళ్ళగించారు కూడాను కుమార్తెతోసహా ఆ లక్షలు ఆస్థి కూడా నాకు చెందాలని ఉద్దేశ్యం. ఐతే నాకు మాత్రం మాండవీదేవిని వివాహమాడాలని లేదు. ఇప్పుడుగాని నేను నా అభిప్రాయాన్ని వెల్లడిస్తే అటు లక్షల ఆస్థీ పోతుంది. ఇటు ఈ ఆఫీసరు ఉద్యోగమూ వూడిపోతుంది

"రెండూ నిలబడాలీ అంటే మీరు తప్పక మాండవీదేవిని వివాహమాడాలి అన్నమాట."

"ఔను! కాని మాండవీదేవిని చిన్నతనం నుండీ చూస్తున్నాను. ఆమె పట్ల నాకు సోదరభావంఉంది. అంతే—భార్యరూపంలో ఆమెను పరిగ్రహించలేను"

"ఇంతకూ మాండవీదేవి ఎలాగుంటారు? అంటే కురూపియా—''

''కురూపికాదు. అలాగని అందకత్తేకాదు. మొత్తంమీద నా అభిరుచులకు సరిపోదు!.. లావుగా, కాస్త పొట్టిగా, చిన్న గుమ్మటంలా ఉంటుంది సెలూలాయిడ్ బొమ్మలా పొంగారిన బుగ్గలూ, బయటకు పొడుచుకువచ్చిన గుండ్రని ముక్కూ!...థోర్తియరు చదువుతున్న దన్నమాటేగాని అంతా పూర్వకాలపు ధోరణి! అప్‌టూడేట్‌గా—అంటే చలాకీ, చిలిపితనంగా ఉండదు. ఇంగ్లీషులో మాటాడితే తప్పులతడకలు! జడలో రిబ్బను పెట్టుకోనదు. ఏదో జరీఅంచు ముక్క! మోయలేనన్ని నగలు—"

"ఐతే...ఇప్పుడు మీరు ప్రేమించిన ఆమె?"

''మిస్ ఖంజనాదాసా?.... వెరీ ఫైన్! కట్టూ, బొట్టూ జుట్టూ, మాటా, పాటా, రంగూ, రూపమూ, నడకా, రీవీ—అన్నీ అప్టూడేట్! మోస్ట్ కల్చర్డ్! వెరీ సివిలైజ్డ్!...మాండవీదేవికీ, ఖంజనాదాసుకూ హస్తిమశకాంతరం ఉందంటే నమ్మండి!''

''సరిసరి! ఇప్పుడు బోధపడ్డది!....మీకు గదాధరబాబు యావదాస్థీ కావాలి! అతను యిప్పించిన ఆఫీసరు ఉద్యోగం చలాయించాలి!—కాని అతని కుమార్తెను మాత్రం వివాహమాడరాదు! ఏం?"

''ఆఁ. మొత్తంమీద అంతేలెండి!....మీరేదైనా ఉపాయం ఆలోచించి సలహాయిస్తే—''

సరలాక్షహోమ్ కాసేపాలోచించి అన్నాడు—"మీరు హిందువులుకదూ? ఔనౌను! .. ఐతే ఇప్పుడింకా బహుభార్యా నిషేధ చట్టం అమలులోకి రాలేదు



## రంగుల మామయ్య

అందువల్ల ముందు మీరు వెంటనే మిస్ మాండవీదేవిని వివాహం చేసుకోండి! ఆస్థిపాస్థులు చేజిక్కించుకోండి! ఐదారు నెలలు పోయాక మిస్ ఖంజనాదాసుతో వివాహం చేసుకోనండి! ఆ తరవాత మాండవీదేవిని ఎలానో మీ దారినుండి అవతలకు—''

“మీకు గదాధరబాబు విషయం తెలియదు. అతను ఆస్థిపాస్థులు మాండవీ దేవి పేరనే వ్రాసిఉంటారు. మనకు దానిమీద స్వతంత్రం ఉండదు. ఆఁ ఆవిడ అనంతరం....ఏమో? ఇక నేనేమైనా అవకతవక చేస్తే వుద్యోగంనుండి ఉద్వాసన చేసి కుమార్తెను తీసుకుపోతాడు!

డాక్టర్ బటుక్‌సేన్ వెంటనే అందుకున్నాడు—''నో ఫియర్స్ విశ్వాస బాబూ! నేను డాక్టరును! ఒక సుళువు చెబుతాను. శ్రద్ధగా వినండి! మాండవీ దేవితో వివాహకర్మ పూర్తి చేసుకొని నా దగ్గరకు రాండి! రెండే రెండు పొట్లాలు ఇస్తాను - ఆర్సెనిక్! బస్! ఒకటి మామగారికీ, రెండోది మామగారి కుమార్తెగారికీ టీలోకలిపి గుప్‌చుప్‌గా ఇచ్చేయండి! ఆ ఇద్దరూ ఏ గొడవా చెయ్యకుండా పై లోకానికి టపా కట్టేస్తారు! తరవాత సమస్తమూ మీదే! అప్పుడు మిస్ ఖంజనాగారిని నిశ్చింతగా పెండ్లాడవొచ్చు.''

''ఆఁ...విషమా?....ఆర్సెనిక్?....హే భగవాన్!''

"ఆర్సెనిక్ ఇవ్వడానికి భయమైతే చెప్పండి...కలరా జెర్మ్సు ఇస్తాను. వాటిని ప్రయోగించండి! ఏదైనా ఒకేపని చేస్తుంది!"

"క్షమించండి మిస్టర్ సేన్! నేను మీతో సరాగాలాడ్డానికి రాలేదు. నాకున్న కాలాన్ని వ్యర్థం చెయ్యా దలచలేదు—" కాస్త కోపంగా వరుణుడు అన్నాడు.

సరలాతుడు చిరునవ్వుతో "అరరే? కోపగించుకున్నారా మిస్టర్ విశ్వాస్? మీ 'ప్రోబ్లం' కాస్త తిరుగుడుగా ఉంది. అందువల్ల బటుక్దా కాస్త హాస్య మాడాడు! కాతరు చెయ్యావద్దని ప్రార్థన! ఇటు చూడండి! నిజానికి మీది గొంతెమ్మ కోరిక! పాలూ తాగాలి—పెరుగూ ఉండాలి అంటున్నారు ఇదెలా అవుతుంది?"

"సరే! నాకు గదాధరబాబుగారి ఆస్థి అవసరంలేదు. కాని ఉద్యోగంమాత్రం దక్కించండి! అంటే మాండవిదేవిని వివాహమాడలేదని గదాధరబాబుకు ఆగ్రహం రానివ్వకుండా చేయండి. చాలు!"

"ఆఁ...అలా ఏదో ఒక నిర్ణయానికి రావడం బుద్ధిమంతుల లక్షణం! సరే! నాకు వారం రోజులు వ్యవధి ఇవ్వండి. ఆలోచించి చెబుతాను. మీరు సరీగా మంగళవారం రావచ్చు!"

"ఐతే మీ ఫీజు?—" వరుణుడు లేచి ప్రశ్నించాడు.

"పదహారు రూపాయలు. తరవాత పని ఫలించాక మీ ఇష్టం!"

ఫీజు చెల్లించి వరుణుడు వెళ్ళిపోయాడు. మాండవిదేవి పరదా తొలగించు కొని వచ్చింది. ఆమె శరీరం కాస్త కంపిస్తున్నది. ముఖం ఎర్రగా ఉంది. వస్తూన్న ఏడుపును బలవంతంగా అణుచుకుంటున్నట్టు ఆమె కండ్లు సూచిస్తున్నాయ్!

"అరరే మిస్ ఘోష్? మీరేంటిలా అప్సెట్ ఐపోయారు? రెండు నిము షాలు అలా కుర్చీలో ప్రశాంతంగా కూచోండి! ఇంతలో మంచి మిక్సరు తయారు చేసుకొస్తాను" అన్నాడు డాక్టరు బటుక్సేన్.

"మిక్సరూ—గిక్సరూ వద్దు. కాస్త మంచినీళ్లుంటే—త్వరగా ఇవ్వండి!" అన్నది మాండవిదేవి.

సరలాతుడు గబగబ ప్రయివేటురూముకు వెళ్ళి గ్లాసుతో చల్లని నీళ్లు తెచ్చి యిచ్చాడు. మాండవిదేవి దాన్నందుకొని, కాస్త ముఖంమీద జల్లుకొని, కండ్ల



"నీ పేరేమిటోయ్."

"గాంధీ అండీ."

"నీ పేరెక్కడో విన్నట్టుందే."

"ఆ వినుంటారు బాబూ. నేనీ పాంతాల్లోనే 20 ఏళ్ళనించీ జట్కా తోలుతున్నాను."

---

రెప్పలు తడిపి, రెండు గుక్కలు తాగింది తరవాత జీరపోయిన గొంతుతో "సరలాతుబాబూ! నా కింకేమీ అవసరం లేదు. నేను వరుణబాబును వివాహ మాడను—" అన్నది.

"ఛ–ఛ !–అదేమన్న మాట? ఉత్తినే ఉద్రేకపడకండి! మీ నాన్నగారన్నట్లు వివాహమైపోయాక అన్నీ సర్దుకుపోతవి! అన్నిటికీ నే నున్నానుకదా? చూడండి ఆ ఖంజనాదేవి పంజానుండి వరుణబాబును ఎలా తప్పిస్తానో?.... తప్పించడమేకాదు. నేరుగా మీ దగ్గరకు వచ్చి క్షమాపణకూడా కోరుకునేట్లు చేస్తాను. అప్పుడైనా మీరు వరుణబాబును వివాహమాడరా?"

మాండవీదేవి తీవ్రంగా తల ఆడిస్తూ, రుద్ధకంఠంతో "ఉఁహు! వివాహ మాడను! నేను గుమ్మటాన్ని! సెల్యూలాయిడ్ బొమ్మను! పాతకాలపు మనిషిని! ఇంగ్లీషు మాటాడలేను! ఒంటినిండా నగలు! మొద్దును! దద్దమ్మను!" అన్నది.

"ఓ మైగాడ్! మీరు పొంచుండి అన్నీ విన్నారన్నమాట? వెరీ బేడ్! వరుణబాబు మాటలు పట్టించుకోకండి! ఐనా అతను ఎల్లప్పుడూ కోతుల మధ్య

ఉండడంవల్ల వాటి బుద్ధే వచ్చినట్టుంది! ఇంకా ఆ ఖంజనాదేవి ఏం మత్తు మందు జల్లిందో? ఆ మత్తు ఒదిలి పోవటంతో మీ విలువ అప్పుడు తెలుస్తుంది! నిజంగా మీరు ఆ కాళిదాస మహాకవి చెప్పినట్టు 'పర్యాప్తపుష్పస్తవ....'

మాట పూర్తికానివ్వకుండానే మాండవీదేవి కుర్చీ నుండి తటాలున లేచి "చాలించండి! అసభ్య ప్రస్తావనకోసం నేను రాలేదు. ఇదిగో మీ ఫీజు! శలవిప్పించండి'' అన్నది.

సరలాక్షుడు చేతులుజోడించి "క్షమించండి మాండవీదేవిగారూ! ...మీరు కాస్త శాంతించాలని మనవి! ఓరిస్తే తేటనీరు కదండీ!... వీలైనంత త్వరలో ఖంజనాదేవిని రంగస్థలం నుండి తప్పిస్తాను! ఈ లోగా, దయచేసి, మీరు ఏమీ గడబిడచేయవద్దని నా కోరిక!'' అన్నాడు.

మాండవీదేవి నింపాదిగా "సరే!" అని ఫీజు చెల్లించి నమస్కరించి వెళ్లిపోయింది.

బటుక్‌సేన్ గట్టిగా నిట్టూర్చి అన్నాడు - "ఏమిటీ గందరగోళం? ఒకరిని మించిన వాళ్లు ఒకరు!....అతిభీషణ, కటుభాషణ రూపాలు! ఖంజనా - భీషణమైన గడుసు ఘటం! మాండవీదేవి-భీషణమైన పసిపిల్ల! వరుణవిశ్వాసు భీషణమైన దద్దమ్మ! గదాధరఘోషు భీషణమైన సిద్ధాంతవాది!.... ఈ నాటక రంగంలో నటవర్గం ఒక పక్కకూ, నటీవర్గం ఇంకోపక్కకూ పోతున్నారు. ఎవరినని మధ్యకు తెస్తారు! ఇప్పుడు నటీమణి మాండవీదేవి నాన్నగారు కూడా వచ్చి ఏమంటారో, ఏమడుగుతారో చూడాలి!"

నిజంగా ఆ సాయంత్రం ఆరున్నరకల్లా గదాధరబాబు పెద్ద మోటారు వేసుకొని వచ్చాడు. సరలాక్షహోమ్ అతణ్ణి సాదర గౌరవాల్తో ఆహ్వానించి కన్సల్టింగ్ రూములో కూచోబెట్టాడు. డాక్టరు బటుక్‌సేనును పరిచయపర్చాడు.

గదాధరబాబు జేబు నుండి విజ్ఞాపన పత్రం తీసి చిర్నవ్వుతో అన్నాడు—

"మాంచి రమ్యమైన స్కీము వేశారే సరలాక్షబాబూ! మీ విజ్ఞాపన పత్రంలో డాక్టరు, వకీలు, పోలీసు, జ్యోతిష్కుడు, వేదాంతి ఇత్యాదులకు కలిగిన సమస్యలన్నిటినీ పరిష్కరిస్తామని ప్రకటించారు కాని - మీ వయసు చూస్తే ఇంకా పాతికైనా దాటినట్టులేదు. ఇదంతా ఎక్కడ అభ్యసించారు? ఏమైనా డిగ్రీలూ, ఉపాధులూ సంపాయించారా?"




డాక్టరు :- "ఆ అమ్మాయిని నేను ప్రేమించానోయ్."
స్నేహితుడు :- మరి పెళ్ళిచేసుకోవోయ్ పెద్ద డాక్టరివికదా నీ కేమిటి?"
డాక్టరు :- "లాభం లేదోయ్. నాకుండే రోగులలో ఈవిడే చాలా ధనవంతురాలు."

---

"చిత్తం! ఇక్కడ - అంటే మనదేశంలో యూనివర్సిటీ కంప్లీట్ చేశాను. తరవాత అమెరికా వెళ్లి పి. హెచ్. డి. పట్టంపొందాను. 'రిసెర్చి'లో అక్కడ 'ఆనరరీ' డిగ్రీదొరికింది! కాగా ఇక్కడ బాగ్ బజారులో విద్వత్సభవారు 'బుద్ధి వార్నిధి' బిరుదాన్నిచ్చారు!'' వినయంగా హోమ్ జవాబిచ్చాడు.

"భేష్! భేష్! ...ఇక నేనొచ్చిన పనికాస్త చూస్తారా?'' అని గదాధర బాబు మాండవీవరుణుల గురించి వివరించి చివరలో అన్నాడు ''మీరెలానైనా ఆ ఖంజనా పిశాచం నుండి వరుణబాబును విడిపించి మా మాండవిని ఒక తీరానకు చేర్చండి! లేనట్టయితే మాండవి పరిస్థితి రోజుకు రోజూ భయంకరంగా పరిణమించే సూచనలు కనిపిస్తున్నాయ్!'' అన్నాడు.

"నగరంలో గౌరవమూ, పలుకుబడీ ఎంతో గడించిన మీరే ఇలా అంటే ఎలా చెప్పండి? రాష్ట్రంలోనేకాక కేంద్రంలోకూడా ఉన్న పెద్దపెద్ద వాళ్లతో మీకు పరిచయం ఉందటగా? మీరుగాని తలంచుకుంటే మిస్ ఖంజనాదేవిని అండమానులకుకూడా పంపివేయగలరు!"

"ఊఁహుఁ, లాభంలేదు! ఢిల్లీలో పేరు ప్రఖ్యాతులు గడించి, 'మల్టీ మిలియనీర్' అనిపించుకొన్న మిస్టర్ చతుర్భుజ హాల్దార్ మరదలు—అంటే పట్టమహిషి చెల్లెలు - ఈ ఖంజనాదాసు. అతని మద్దతు ఈ అమ్మాయికి కావల్సినంత ఉన్నది. కాగా అసలుసంగతి - మా అన్నగారి అబ్బాయి యీ చతుర్భుజ దాసుగారిదగ్గర ఛోటా ఆఫీసరు పదవిలో ఉంటున్నాడు. మిస్. ఖంజనాదాసుకు ఏమైనా నావల్ల చికాకు కలిగిందంటే అవతల వూ వాడికి ఉద్వాసన వస్తుంది. ఐనా — ఇలాంటి స్వల్పవిషయాలకు ప్రాధాన్యం యిచ్చి పెద్ద పెద్ద వాళ్లతో స్పర్థ కలిగించుకోవటం నా మతంకాదు"

"ఔను! మీ రన్నదీ సబబుగానే ఉంది. ఐతే వరుణబాబునే ఎక్కడికైనా దూరప్రాంతానికి బదిలీ చేయించివేస్తేనో?"

"ఆఁ....అది ఆలోచించాల్సిందే! కాని....ఇలాంటి ప్రేమపక్షులు దూరంలో ఉంటే - ఇంకా అవస్థలు పడతారు! రోజుకు పదేసి పేజీల—పదేసి ప్రేమలేఖలూ విరహతాపాలూ—నిద్రాహారాలకు స్వస్థి - ఇంకా ఎన్నెన్నో?"

"ఆఁ....దానికీ ఉపాయం ఉందిలెండి! ఖంజనాదేవి వివాహం ఇంకెవరితోనైనా స్థిరపర్చి, ఆ మూడుముళ్లూ వేయించేస్తే చాలు!"

"ఏవిటిలా పిచ్చిగా మాటాడుతారు మిస్టర్ హోమ్? మనం చెప్పినట్టు ఖంజనాదేవి ఎందుకు వింటుంది?"

"మనసుకు నచ్చిన వరుడు దొరికితే ఎందుకు చేసుకోదు?....వినండి! వరుణ బాబును ఎక్కడకో - దూరప్రాంతాలకు బదిలీ చేయించండి! అతని జాగాలో— ఎవరైతే ఖంజనాదేవిని వివాహమాడ ఇష్టపడతారో వారిని నియుక్తుణ్ణి చెయ్యండి!"

"మీరు అసలువిషయం విస్మరిస్తున్నారుకదా?....ఖంజనా వరుణుని ఒదిలి ఇంకొకరిని ఎందుకు చేపట్టుతుంది? వరుణు డెక్కడ ఉంటే తానూ అక్కడే ఉంటుంది! ఒకపట్టాన విడిచిపెడుతుందా?"

"అదే మీరు పొరపడుతున్నారు! మిస్ ఖంజనాలాంటి సీతాకోకచిలుకలకు మనస్థైర్యం ఉండదు! ఎట్టఎదట కనిపించే రంగురంగు పూలే వాళ్ళకు కావల్సింది! ఐనా ఇదంతా మన ఊహలూ, ప్రయత్నాలూ!"

"సరే! ఒకప్పుడు మన మనుకొన్నట్టే జరుగుతుం దనుకొందాం! ఐతే ఖంజనాదేవిని పెళ్లిచేసుకొనే మహాశయుడు—అంటే అందం, చందం, చదువు సంధ్యా, నాగరికత, నాణ్యమూ ఉన్న అతను దొరకవద్దూ?"



"నీకు పరిచయములేని ఆడవాళ్ళతో మాట్లాడటం నీకు ఎక్కువ అలవాటనుకుంటా."

"ఔనోయ్. నాకు పరిచయమున్న ఆడవాళ్ళయితే నాతో అసలు మాట్లాడనే మాట్లాడరు."

---

మిస్టర్ హోమ్ డాక్టర్ బటుక్‌సేనుని ముందుకు నెట్టి "ఏమంటావ్ బటుక్‌దా?" అన్నాడు.

గదాధరబాబు వింతగా బటుక్‌సేనువేపు చూశాడు. ఏమనుకున్నాడోగాని ముఖకవళికలు సుప్రసన్నంగా ద్యోతకపర్చి చిర్నవ్వునవ్వాడు. అది గమనించి బటుక్‌సేన్ "నెల కెంత జీతం ఉంటుంది?" అన్నాడు.

"మంచి పదవే! గెజెటెడ్ ఆఫీసరు - నెలకు రెండువేల ఐదువంద లిస్తారు" అన్నాడు గదాధరఘోష్!

"ఇష్టమేనా బటుక్‌దా? ఈ పదవినీ, ఖంజనాదేవినీ స్వీకరిస్తావా?" అన్నాడు మిస్టర్ హోమ్!

"ఆ పదవీ, ఆ జీతమూ వస్తే చాలు! ఖంజనా, రంజనా, భంజనా, మంజనా, ఝుంఝునా—ఎవరైనా పరవాలేదు!" అన్నాడు బటుక్‌సేను భుజాలు ఎగరవేస్తూ'

"ఏమో ? నాకేం నమ్మకంలేదు మిస్టర్ హోమ్! వరుణబాబును వదిలిపెట్టి మిస్ ఖంజనా ఈ డాక్టరును ఎందుకు పెళ్ళాడుతుంది? ఉద్యోగం బదిలీ అయేటంత సులభంగా ప్రేమ బదిలీ అవుతుందా?" అన్నాడు గదాధరబాబు.

"ఈ విషయంలో మీరు నిశ్చింతగా ఉండండి గదాధరబాబూ. ఖంజనాదేవిని తోవలోనికి తెచ్చే పూచీ నాది." బదులిచ్చాడు బటుక్ సేన్.

"ఐతే-జంతువుల్తో సంబంధించిన 'టెక్నిక్' తెలియకపోయిన మీరు ఆ వానర నిర్వాసిత అధికారత్వం ఎలా నిర్వహించగలరు? మీకు కేవలం నాడీ నిదానమేగాని ఇతర నిదానాలురావే?"

సరలాక్షుడు బటుక్ సేన్ చేతిని పట్టుకొని "చూడండి గదాధరబాబూ! డాక్టర్లు నేర్చుకోనట్టి విద్యా, సైన్సు ఎక్కడుందో చెప్పండి? ఫిజిక్సు, కెమిస్ట్రీ, బయాలజీ, బోటనీ—ఇత్యాదులు వాళ్ళకు కొట్టిని పిండేకదా? ...ఏంబటుక్ దా?" అన్నాడు.

"కాగా—జుయాలజీ, ఆపైని మంకీయాలజీల్లో నాకు మాంచి ప్రావీణ్యముంది!" అన్నాడు బటుక్ దా.

గదాధరబాబు నవ్వి "సరే! రేపే నేను 'మినిస్టర్-ఇన్‌చార్జి' వారితో మాట్లాడుతాను. ఐతే మీ ఉద్యోగం టెంపరరీగా ఉంటుంది. రెండు నెలల్లో ఖంజనాదేవిని పెండ్లాడగలిగితే అది ఖాయమవుతుంది. లేదా డిస్‌మిస్. తెల్సిందా" అన్నాడు.

"రెండు నెలలా? అలా చూస్తూండండి! నెలలోపునే అంతా 'రైట్' చేస్తాను" అన్నాడు దృఢస్వరంతో బటుక్ దా.

"వెరీ గుడ్!...నిజంగా మీ యిద్దరి పరిచయ భాగ్యం కలగడం నాకెంతో ఆనందంగాఉంది! ... రేపు ఢిల్లీ వెళ్ళాలి. నాలుగైదు రోజుల్లో వచ్చేస్తాను. ఆదివారం సాయంత్రం మీ యిద్దరూ మా యింటికి వచ్చి నాతో 'టీ' సేవించాలని కోరిక! అప్పుడు మా మాండవితో పరిచయమూ కలుగుతుంది! ఇక 'లవ్! నమస్తే!"

* * *

గదాధర బాబు ఢిల్లీ వెళ్లిన మూడోనాడు వరుణబాబు జాగాలో డాక్టర్ బటుక్ సేను నియమింపబడ్డట్టూ, వరుణబాబు దరహాగంజ్‌కు బదిలీ ఐనట్టూ టెలిగ్రాంమీద ఆర్డర్లు వచ్చాయ్! ఐతే దరహాగంజ్‌లో 'మంకీ డిపోర్టేషన్'

విభాగంలేదు. ఇంకో కొత్త పదవి వరుణబాబుకు దొరికింది. పేరు-'కుక్కుటాండ వివర్ధన పరిశోధనా సంస్థ' - ఇంగ్లీషులో 'హెన్స్ ఎగ్ ఎన్లార్జిమెంట్ ఎక్స్‌పెరిమెంటల్ స్టేషన్' అంటారు! అందులో 'ఆఫీసర్ ఇన్‌చార్జి'గా వేశారు. అదే జీతం! అదే హోదా!

నిర్దిష్టమైన ఆదివారం సాయంత్రం మిస్టర్ సరలాక్షహోమ్స్, డాక్టర్ బటుక్‌సేను గదాధరబాబు ఇంటికి వెళ్ళారు. ఆ ఇద్దరనూ గదాధరబాబు ఆప్యాయంగా గౌరవించాడు.

"రాండి.. రాండి. ..మహాశయులారా!.... అమ్మా....మాండవీ! ఇదిగో మన సరలాక్ష, బటుక్‌బాబులు వచ్చారు. వీళ్ల గురించి నీకిదివరలో చెప్పాను కదూ! బటుక్‌బాబు వరుణుడు జాగాలో అంటే 'మంకీ డిపోర్టేషన్' సంస్థలో నియుక్తులయారు!" అన్నాడు గదాధరబాబు.

పరస్పరాభివాదాల తరవాత బటుక్‌బాబు వినయం ఉట్టిపడేలా అన్నాడు.

"సర్! క్షమించాలి! చిన్న పొరపాటైపోయింది. మీకు ఇంతకు ముందే చెప్పాల్సింది. కాని వ్యవధి చాలిందికాదు! నిన్న నా వివాహం ఖంజనాదేవితో జరిగిపోయింది-"

గదాధరబాబు విప్పారిన ముఖంతో, బటుక్‌బాబు వీపు తడుతూ "శభాష్ మై డియర్ బోయ్!.... వెరీగుడ్! వెరీఫైన్! ...గొప్ప సంతోషకరమైన వార్త చెప్పారు!. ..ఏం మాండవీ...ఏమంటావ్? మీరు ఫలహారాలు కానివ్వండి! నేను మీ యమ్మను రావల్సిందిగా - ఢిల్లీ - వైరిచ్చివస్తాను" అంటూ వెళ్ళిపోయాడు.

మాండవి అదోలానవ్వి బటుక్‌సేన్‌తో అన్నది - "భేషైన పనిచేశారుకదూ? నాన్నగారి నుంచి బాగా లంచంకొట్టి ఆ చుప్పనాతిని మెడకు కట్టుకున్నారు. నిజంగా-అది చుప్పనాతే! లేనట్టయితే ఇంతకాలమూ వరుణబాబును ప్రేమిస్తూ వచ్చి, రెండురోజుల్లో ఆ ప్రేమకు బొడ్డంబాలుపెట్టి మీ గళంలో వరమాల వేసింది!"

"అరరే? అలాఅనకండి! ఖంజనాదేవి బటుక్‌బాబు ఉద్యోగం ఊడపీకేయకుండా పైగా దాన్ని ఖాయంకూడా చేసిపెట్టింది." అన్నాడు మిస్టర్ హోమ్.

"ఐతే మీ పని ఏమైనట్టు?" ప్రశ్నించింది మాండవి.

"మీతో అన్నానుకదూ వరుణబాబుకూ, ఖంజనాదేవికీ మధ్య దేవదానవ యుద్ధం రగిలిస్తానని? జ్ఞాపకంఉందికదూ? తిట్లుతో నిండిన నాలుగు పేజీల

ఉత్తరం ఖంజనాదేవి వరుణబాబుకు రాసింది. నేనే డ్రాఫ్టు ఇచ్చాను. ఇప్పుడు మీకు పూర్తిగా 'లైన్ క్లియర్' ! ఇక - మీరుగాని అతి సున్నితమైన మాటల్తో మృదువైన భావాల్తో ఒక జాబు వరుణబాబుకు రాశారంటే అంతా చక్కబడి పోతుంది ! మరి మీరు నాకివ్వాల్సిన ఫీజు ఇవ్వనవసరం ఉండదు. మీ నాన్నగారే తీర్చేస్తారు !''

"ఆహాహా....ఏం మనుషులండీ మీరు ?....ఇంతకూ మీకు ఒక ప్రిన్సిపలూ, సెంటిమెంటూ అన్నది ఉందా అని? హృదయమూ, సభ్యతా, మర్యాదా, లేనే లేదా ?....జ్ఞానం ఉండక్కరలేదా ?....మీరేమో మానవత్వం గల మానవులని ఏదేదో చెప్పాను ! క్షమించండి !....మీకు శతకోటి నమస్కారాలు !''

ఇంతలో గదాధరబాబు తంతియిచ్చి వచ్చాడు. చాలసేపటి వరకూ ఏవేవో లోకాభిరామాయణం ముచ్చటించుకున్నారు. తరవాత సరలాక్ష హోమ్, బటుక్ సేన్ వెళ్లిపోయారు.

మర్నాడు వరుణబాబు నుండి మాండవీదేవికి ఎనిమిది పేజీల ఉత్తరం ఒకటి వచ్చింది. ఆ సాయంత్రం గదాధరబాబు సరలాక్షుని కలుసుకున్నాడు.

"బాబూ సరలాక్షా ! పొద్దున్న మాండవి పేర ఒక పెద్ద ఉత్తరం వరుణబాబు నుండి వచ్చింది. అలిగి కూచున్న ప్రేయసికి ప్రియుడు ఎన్ని విధాల బతిమిలాడాలో, కులాసా కబుర్లు చెప్పాలో, చేసిన తప్పులు క్షమించమని ఎంత ప్రాధేయపడాలో అంతా వర్ణించి వ్రాయబడ్డదా ఉత్తరం ! కాని మాండవికి అది అగ్గిమీద గుగ్గిలంలా పనిచేసింది ! పండ్లు పటపటకొరుకుతూ. ముఖం కందగడ్డలా చేసుకొని - "ఛీ ! సిగ్గుమాలిన మనిషి ! నీతీ, జాతీ, బుద్ధీ, జ్ఞానమూలేని పశువు ! వీడినా పెళ్లాడ్డం ?'' అని ఆ ఉత్తరాన్ని తునాతునకలు చేసి అవతల పారేసింది ! ఇప్పుడేం చేయడం ? ఏమీ తోచకుండాఉంది ?.... మీరుగాని ఒకసారి అమ్మాయితో కలిసి నచ్చబలికితే బావుణ్ణు ! మీకు విడదియ్యని సమస్యలులేవు. ఏది ఎలాఉన్నా, వరుణబాబు బుద్ధిమంతుడు ! మంచి భవిష్యత్తు ఉన్న కుర్రాడు ! ఈ సందర్భంలో మీరు తగిన శ్రమ తీసుకుంటేనేకాని కాదు. శ్రమకు తగిన పురస్కారం లభిస్తుందని హామీ ఇస్తున్నాను. మీరు విచారించకండి ! నా శక్తినంతా ప్రయోగిస్తాను !'' అన్నాడు మిస్టర్ హోమ్,

మరుదినం గదాధరబాబు సరలాక్షహోమ్‌ను కలుసుకున్నాడు.

"ఏం బాబూ....మాండవి ఏమన్నది ?'' ప్రశ్నించాడు.




(ఒక కుర్రాడు ఒక ఉత్సవంలో "మా అమ్మ ఏది? నేను తప్పిపోయాను అని ఏడుస్తున్నాడు.")

"ఏడవకు బాబూ. మీ అమ్మ ఎక్కడుందో నాకు తెలుసు. రా, తీసుకెళ్తాను."

"ఎవడొస్తాడేమిటి? నాకూ తెలుసు. కానీ ఇక్కడ ఉంటే ఎవరైనా నన్ను ఊరుకోపెట్ట డానికి మిఠాయిలు, డబ్బులు ఇస్తారు."

---

"ఉఁహుఁ! ఎంత చెప్పినా వినలేదండి! పైగా అసహ్యమూ, విరక్తీ చూపించారు! ఒకటే తిట్లు—'నీచుడు! దుర్మార్గుడు - ధూర్తుడు! విశ్వాసఘాత కుడు! ఫూల్! మీన్ మైండెడ్ మంకీ!....ఒకటేమిటి? ఎన్ని నాలో అన్నీ అనే శారు!....వాటం గమనిస్తే మరి ఆమె మనసు అతికేలా కనిపించదు. ఇక మీరు త్వరపడి ఏదో సంబంధంచూసి ఆ మూడు ముళ్లూ వేయించితేనే తప్ప ఆమె హృదయం కుదురుబాటుకురాదు! ఆత్మఘాతంవల్ల హిస్టీరియారావొచ్చు!" అన్నాడు సరళాక్షుడు.

"అరే? అలానైతే ఇంత అవ్యవధిలో మనకు నచ్చిన సంబంధం ఎలా తటస్థ పడుతుంది? కాగా ఆ సంబంధం మాండవికికూడా నచ్చాలా?"

"మీరు క్షమించి, మరోలా భావించనూ అంటే ఒకటి చెబుదామను కుంటున్నాను—"

"ఎందుకు భావించాలి ? మీరు చెప్పదలచింది నిస్సంకోచంగా చెప్పండి !"

"నేనుగాని ప్రయత్నిస్తే....అంటే. ..అదే.... నాగురించి—"

"ఆఁ . .మీరా ?.. .మీగురించా ? ప్రయత్నిస్తారా ?....అంటే ?"

"మరేమీ కాదు. మాండవీదేవిగారితో ప్రసంగించి—"

"ప్రసంగించినా మాండవి అంగీకరిస్తుందా ? ...ఒకప్పుడు అంగీకరించినా ఇవతల నా పక్షంగా—అంటే—నా బంధుమిత్రులు 'మీ అల్లుడు ఏంచేస్తున్నాడు? ఏహోదాలో ఉన్నాడు ?" అని అడిగితే ఏంచెప్పడం ? మీరిప్పుడు చేస్తున్నది... అబ్బే ! అంతా నవ్విపోతారు !"

"దానికేముందిలెండి ! మీరుగాని తలంచుకుంటే—కానటువంటిది ఏదీలేదు ! కాస్తగట్టిగా ప్రయత్నించారంటే మీ అల్లునికి తగిన ఉద్యోగం దొరక్కపోదు"

"ఉద్యోగమా ? ....ఏం ఉద్యోగం చెయ్యగలరు ?"

"ఏదైనా సరే ! బుద్ధి బలం ఉంటే ఎలాంటిదాన్నయినా సాధించవొచ్చు ! చూడండి !,.. ప్రభుత్వం యిప్పుడు ఎన్నో ప్రణాళికలూ, అభివృద్ధి కార్యక్రమాలూ ఆరంభించింది....భూమి క్రింద రైలు మార్గాలూ, నగరాల చుట్టూ రైలుబండ్లూ, ట్రాంబండ్లూ, సముద్రతీరాల్లో కొత్త పట్నాలూ, పల్లెలకు విద్యుచ్ఛక్తీ, రోడ్లూ, ఉన్నతపాఠశాలలూ - ఇలాంటివే ప్రయోజనాత్మకమైన స్కీములు వేస్తున్నారు ! నన్నడిగితే - నేనూ కోకొల్లలుగా స్కీములు వెయ్యగలను—"

"ఏదేదీ ఒక స్కీము—" అన్నాడు గదాధరబాబు చిర్నవ్వుతో.

"ఆఁ....మచ్చుకు చూడండి !....ఉపకంఠ గిర్యాశ్రమం—"

"అంటే సాధువులకోసం ఆశ్రమమా ?"

సరలాక్షుడు నవ్వి "కాదండి ! గిరి + ఆశ్రమం = గిర్యాశ్రమం ! ఉపకంఠ గిర్యాశ్రమం ! అంటే - ఇంగ్లీషులో - 'సబర్బన్ హిల్ స్టేషను" అన్నాడు.

"అదెలా అవుతుందో వివరంగా చెప్పండి"

"ముందుగా కలకత్తా పరిసరాల్లో నూరు మైళ్ళ పొడవూ, నూరు మైళ్ళ వెడల్పూగల భూభాగం తీసుకోవాలి! దాన్ని ఒక సరస్సుగా మార్చాలి! అంటే సరస్సు తవ్వాలి! తవ్వగా వచ్చిన మట్టిని ఒక పిరమిడ్ అంటే కృత్రిమపు పర్వతం లేవనెత్తాలి! కొన్నాళ్ళకా పర్వతంమీద పూలతోటలూ, ఫలవృక్షాలూ, సిమెంటు రోడ్లూ, అందమైన బంగళాలూ, విద్యుచ్ఛక్తీ – నిర్మించాలి! అప్పుడది

చక్కని 'హిల్ స్టేషన్' — గిర్యాశ్రమం — తయారవుతుంది వేసవికాలంలో మన నగరవాసులు డార్జిలింగ్ వెళ్లాల్సిన అవసరం ఉండదు ద్రాక్ష, ఏపిల్, అక్రోటు, బాదాం, కమలా తోటలవల్ల ప్రభుత్వానికి మాంచి ఆదాయం వస్తుంది! సరస్సులో రకరకాల చేపలూ, బాతులూ, ఇతర నీటి పక్షులూ పెంచితే ఇంకా ఏం చెప్పాలి? బోటు షైర్లు ఉండనే ఉంటుంది! కొన్నాళ్ల కది - 'కలకత్తాలోని కాశ్మీర్' అని ప్రఖ్యాతి వహిస్తుంది!—'' అన్నాడు మిస్టర్ హోమ్!

గదాధరబాబు అది విని బెలూనులా ఉబ్బిపోయాడు ఒక గడియ వరకు నోటి నుండి మాట వచ్చిందికాదు తరవాత సమాళించుకొని అన్నాడు—

"భేష్ భేష్! గొప్ప స్కీమ్! వండర్‌ఫుల్! రేపే ఢిల్లీ వెళ్లి మినిస్టర్ ఇన్‌చార్జి ఆఫ్ ల్యాండ్ అఫ్‌లిఫ్ట్‌మెంట్' గారితో మాటాడుతాను మాటాడడ మేమిటి. శాంక్షను చేయించుకొస్తాను! ఆఁ ...మీరు చేయబోయే ఉద్యోగం పేరు ఏముంటుంది?''

"యోచనా మహాద్రష్ట అంటే — ఇంగ్లీషులో 'ఎడ్వయిజర్ జనరల్ ఆఫ్ స్కీమ్'! నెలకు మూడువేల ఐదువందలు జీతం!—ఏమంటారు?''

''వెరిగుడ్! నాకు ఏడురోజులు అవకాశం ఇస్తే చాలు! ఈలోగా మాండవితో మీరు మాటాడండి!, అది ఉత్తి వెర్రిబాగుల పిల్ల! మనుషుల్ని ఇట్టే నమ్మేస్తుంది ఐనా మీ ప్రయత్నం మీరు చేయండి!''

గదాధరబాబు ఢిల్లీ నుండి రాకపూర్వమే మాండవీదేవి సరలాక్షుహోమ్‌ను పరిణయమాడ్డానికి ఆనందంగా అంగీకరించింది! కారణం సరలాక్షునిలో ఉన్న 'టెక్నిక్'—అంతే!—

కథ పూర్తి చేసేముందు వరుణ విశ్వాసుని గురించి రెండు మాటలు చెప్పక పోతే అన్యాయం చేసినట్లవుతుంది! .. అతణ్ణి పెండ్లి చేసుకోవటానికి ఒక దక్షిణాది బాల, ఇద్దరూ పంజాబీ కన్యలూ, ముగ్గురు ఫ్రెంచి యువతులూ వెనక బడ్డారు వీరుగాక — ఆ స్థలంలో సెటిలై పోయిఉన్న రిటైర్డ్ జడ్జిగారి అమ్మాయిలూ, ఒక డాక్టరుగారి చెల్లెలూ, ఒక వృద్ధ జమీందారు మనుమరాండ్రు అతణ్ణి చుట్టుముట్టుకొని ఉన్నారు! పాపం! ఈ పెళ్లి బందిఖానా నుండి వరుణ విశ్వాసుబాబు ఎలా బయట పడతాడో ఎంత ఆలోచించినా తెలియకుండా ఉన్నది! ★